# కర్నూలు | నంద్యాల
వార్త
13 ఫిబ్రవరి , 2025 గురువారం పేజీలు 4


## శ్రీశైల గిరి.. ప్రదక్షిణ





శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి12, ప్రభాతవార్త

శ్రీశైలక్షేత్రంలో బుదువారంనాడు పౌర్ణమి సందర్భంగా దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమం సంప్రదా యబద్ధంగా నిర్వ హించడం జరిగింది. శ్రీస్వామి అమ్మవార్ల మహా మంగళ హరతుల అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్స వమూర్తులను పల్లకీలో వేంచేపు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. శ్రీస్వామి అమ్మవార్ల పల్లకీ ఉరేగింపుతో శ్రీశైల గిరిప్రదక్షిణ ప్రారంబం కావడం జరిగింది.ఆలయ మహా ద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధర మండపం, అంకాళమ్మ ఆలయం, నందిమం డపం, గంగసదనం వలయ దారి మీదుగా తదితర ప్రాంతాలను కలియ తిరిగి అనంతరం శ్రీగిరిప్రదక్షిణ ముగిసింది. క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరిగింది.గిరిప్రదక్షిణ అనంతరం భక్తులందరికి శ్రీస్వామివార్ల దర్శనం కల్పించబడింది.శ్రీగిరి ప్రదక్షిణలో శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు, అధికారులు, అర చకస్వాములు, భక్తులు పాల్గొన్నారు.


## తాగునీరు, పారి శుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః

జిల్లాలో తాగునీరు, పారి శుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛత పాటించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తాగునీరు, పారి శుధ్యం, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ గ్రీన్ లీఫ్ రేటింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో తాగునీరు, పారి శుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సంపద సృష్టించే అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటి నుండి సేకరించిన తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంతో పాటు తడి చెత్తతో వర్మీ కంపోస్టు, పొడి చెత్తతో పేపర్ ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేసే సంపద తయారీ కేంద్రాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సమగ్ర రక్షిత మంచినీటి పథకాలలో నిర్వహణ లోపం లేకుండా క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పైప్ లైన్లలో మరమ్మత్తులు, ఇతర రిపేర్లు ఏమైనా ఉంటే 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి కిచెన్ గార్డ్ ప్రమోట్ చేసేందుకు గుర్తించాలన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ ఏపీసిఎన్ఎఫ్ ల భాగస్వామ్యంతో కిచెన్ గార్డ్ ల పెంపకం ముమ్మరంగా చేపట్టాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీ మూడవ శనివారం ప్రతి కార్యాలయం, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛగ్రీన్ లీఫ్ రేటింగ్ కు సంబంధించి పర్యాటక ప్రదేశాలు, హోటల్స్ అసోసియేషన్ లతో సమావేశాలు నిర్వహించి డాక్యుమెంట్ తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సమాధి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



- కర్నూల్ లో రేషన్ బియ్యం దందా
- రౌడీ షీటర్ల బెదిరింపులు..
- దాడులకు, హత్యలకు కుట్రలు
- సెటిల్మెంట్ లో పోలీసుల పాత్ర ..?
- కేసులు లేకుండా స్టేషన్లకు పిలుస్తున్న వైనం
- నియోజకవర్గాల వారీగా ఎక్కడికక్కడ మాఫియా, సిండికేట్లు



# రైస్ మాఫియా.. గ్యాంగ్..వార్..!

కర్నూలు, ప్రభాతవార్త :

రాష్ట్రంలో రేషన్ బియ్యాన్ని అడ్డదారిలో అమ్ముకునే దందా జోరుగా సాగుతుంది. అది పల్లెలు నుంచి పట్నాలు, జిల్లాలు దాటి ఏకంగా విదేశాలకు రవాణా అవుతుంది. ఈ విషయంపై మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హై లెవెల్లో వార్నింగ్ ఇవ్వడం తెలిసిందే. ప్రస్తుతం కర్నూలు జిల్లాలోనూ రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతోంది. ఈ దందా ఈనాటిది కాదు. ఏనాటిదో.. అయితే ప్రభుత్వాలు మారితే నాయకులు మాత్రమే మారితే సరిపోదు.. రేషన్ దందా నాయకులు కూడా మారాలంటున్నారు. ఆ గవర్నమెంట్ లో వారు అమ్ముకున్నారు. ఇప్పుడు ఈ గవర్నమెంటులో మేమే అమ్ముకోవాలి అంటూ పాత వారికి వార్నింగ్ ఇస్తున్నారు. ఈ బెదిరింపులకు ఆయానియోజకవర్గ స్థాయి నాయకుల పేర్లను వాడుకుంటున్నారు. అయితేఈ తందా విషయం అసలు నాయకులకు ఏమాత్రం తెలియదు. కేవలం వారి పేరు వాడుకొని ఈ గ్యాంగ్ లు ముందుకు పోతున్నాయి. ఇది జిల్లావ్యాప్తంగా జరుగుతున్న తతంగం. అయితే కర్నూలు నగరంలో ఈ దందా మరింత ముదిరింది.


• వివరాలు 2లో


**పేదలకు సబ్సిడీపై అందించే రేషన్ బియ్యాన్ని అడ్డదారిలో అమ్ముకోవడమే పెద్ద తప్పు... అందులో పోటీ.. మా ఏరియా లో మేమే.. అమ్ముకోవాలంటూ గ్రూపులు.. అందుకు నాయకుల పేర్లు అడ్డుపెట్టడం... ప్రత్యర్థి వర్గాన్ని బెదిరించేందుకు రౌడీషీటర్ల హల్చల్.. వార్నింగ్లు.. బెదిరింపులు... పోలీసులు సైతం తమ వంతుగా బెదిరించడంలో సహకరించడం... ఇంత జరుగుతున్నా సివిల్ సప్లై అధికారులు మామూళ్ల మాటున ముసుగేసుకున్నారన్న విమర్శలు... ఇదే పరిస్థితి కొనసాగితే దాడులు.. ప్రతి దాడులు.. తీవ్ర నేరాలు..!**

## రంజాన్ మాసంలో ఉద్యోగులకు గంట.. ముందస్తు అనుమతి.

: మార్చి 2 నుంచి 30 తేదీ వరకు అనుమతి
: సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్

నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః



రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. అమరావతిలో ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడిస్తూ గంట సమయం ముందస్తు అనుమతి విషయాన్ని బుధవారం విడుదల చేసిన ఒక ప్రక టనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతించడం జరుగు తుందని పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో మార్చి 2వ తేదీ నుంచి 30వతేదీ వరకు ఇస్లాం మతాన్ని ఆచరించే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు వారి కార్యాలయాలు/ పాఠశాలలను ఒక గంట సమయం ముందుగానే వీడడానికి అనుమతులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి వెల్లడించారు. ఈమేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగ అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా అనుమతించే నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## పేద విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడం అభినందనీయం

– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు విద్య, ఫి బ్రవరి 12, ప్రభాతవార్తః

గ్రామీణ పేద విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో మంచి ర్యాంకులు సాధంచడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో చిన్నటేకూర్లో గల డా.బిఆర్ అంబేద్కర్ ఐఐటి మెడికల్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో ఏ నవీన్ 97.84 శాతం సాధించి రాష్ట్రంలోనే ప్రధమ స్థానంలో నిలిచారు. అంతేకాక బి నవదీప్ 94.3, కార్తీక్రెడ్డి 93.95, వైవై రాజు 93.84, బి మధుసూదన్ 90.15 శాతం అందరు విద్యార్థులు మంచి శాతం సాధించారు. మంచి టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను మాజీ మంత్రి టీజీ వెంకటేష్ సన్మాంచి అభినందించారు. అకాడమిక్కు అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఇంత మంచి ర్యాంకులు సాదించడం పట్ల అధ్యాపకుల కృషిని, తల్లిదండ్రులను డైరెక్టర్ ఉమా మహేశ్వరప్పను అభినందించారు. మౌర్యా ఇన్లో విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటుచేసి సహాయ సహకారాలు మునుముందు మీ సహకరిస్తారని విద్యార్థులకు తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో 60 మంది విద్యార్థులు మంచి ప్రతిభ

-ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః

కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం నందు ఐఐటి మెడికల్ అకాడమి జేఈఈ మెయిన్స్ లో 60 మంది విద్యార్థులు అర్హత సాధించారని అందులో 7 మంది విద్యార్థులు 90 శాతం మార్కులతో విజయం సాధించారు. ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్నాయకులు నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి వారి క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు శాలువలు కప్పి అభినందించారు. ఈసందర భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే విజయం వరిస్తుందని అధ్యాపకులు వారికి అని న్నివిధాల తుగ సదుపాయాలతో పాటు విద్యను అందించారని అలాగే మంచి ర్యాంకులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డిసిఓ శ్రీదేవి, అకాడమి అడ్వయిజర్ బి ఉమామహేశ్వరప్ప, విద్యార్థులు నవీన్, నవదీఫ్, అభిలాష్లు పాల్గొన్నారు.

## కమనీయం శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్సవం




4లో


## శ్రీశైలం ఇంజనీరింగ్ పనులపై విజిలెన్స్ తనిఖీలు..!



శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి12,ప్రభాతవార్త

శ్రీశైలదేవస్థానం ఇంజనీరింగు విభాగంలో గతంలో జరిగిన అయా పనులపై కర్నూలు జిల్లా విజిలేన్స్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో బుదువారంనాడు తనిఖీలు చేప్పట్టారు.వాటిలో గణేశ్ సదనం, నక్షత్రవనం, రాశివనం,రోడ్డు పనులు తదితర వంటివాటిపై శ్రీశైలం ఇంజనీరింగు అధికారులను ఆరా తీసారు.ఈక్రమంలోనే గణేష్ సదనం వద్ద రోడ్డు నాణ్యతలపై విజిలేన్స్ అధికారులు శాంపిల్ను సేకరించారు. రోడ్డు నాణ్యతలపై తీసిన శాంపిల్స్ను ల్యాబుకు పంపనున్నారు.ఈ యొక్క పనుల బిల్లుల చెల్లింపులపై రికార్డులను పరిశీలించాలని శ్రీశైలం ఇంజనీరింగ్ అధికారులను కోరారు.అదే విధంగా రోడ్డు పనులపై కొలతలను సేకరించారు.ఈ పనుల పరిశీలనపై విజిలేన్స్ అధికారులు తనిఖీలకు రెండవ మారు శ్రీశైలంకు రావడం జరిగింది.ఈ పనులకు సంబందించి పూర్తి స్థాయిలో రికార్డులను పరిశీలించిన తదుపరి వాటిలోని లోపాలు ఏమైన ఉంటే శ్రీశైలం ఇంజనీరింగు అధికారులను అడిగితెలుసుకోనున్నారు. రెండవ మారు విజిలేన్స్ అధికారుల తనిఖీలపై క్షేత్రంలోని ఉద్యోగుల్లో





చర్చానీయాంశంగా మారింది.పనుల లోపాలు, అవకతవకలు ఏమైన జరిగినట్లు వెల్లడిఅయితే విజిలేన్స్ అధికారులు ఎవరిపైన చర్యలకు సిఫారస్ చెస్తారో అన్న విషయంపై క్షేత్రంలో గుసగుసలు వినబడుచున్నాయి. శ్రీశైలం ఇంజనీరింగ్ శాఖలో జరిగిన పనులపై పూర్తిస్థాయి విచారణ అనంతరం విజిలేన్స్ ఆధికారులు ఎటువంటి నివేదిక ఇవ్వనున్నారో అన్న విషయంపై ఇంజనీరింగ్ అధికారుల్లో ఉత్కంఠత నెలకొంది.విజిలేన్స్ శాఖ అధికారుల పరిశీలన ఎంతవరకు,ఎటువంటి పలితాలను చూపుతుందో వెచిచూడాల్సి ఉంది.

## ముగింపు కోసం.. తొలి అడుగు..!



: రెండు గ్రామాల మధ్య గండం.. మద్దిగుండం
: సలహా ఇస్తున్నాం.. జడ్జిమెంట్ ఇవ్వలేదు
: నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తాం..



**రెండు గ్రామాల మధ్య నెలకొన్న మద్దిగుండం చెరువు సాగునీటి సమస్య లో నిజమైన రైతులైతే సామరస్యంగా పరిష్కరించుకోవాలని, వీటిలో రాజకీయాలకు తావు ఇవ్వకూడదని విభేదాలకు ప్రాధాన్యత ఇస్తే ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి వెనుకబడుతుందని, మన అభివృద్ధి మనం ఆపుకోకూడదని, డి.ఎస్.పి రామాంజనేయ నాయక్, ఆర్డీవో నాగజ్యోతి, సీఐ సుబ్రహ్మణ్యం అన్నారు.**

మిడుతూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

మిడుతూరు మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మద్దిగుండం చెరువు నీటి వాడకంపై జలకనూరు, సుంకేసుల గ్రామ మధ్యఖి గండంఖిగా నెలకొన్న సమస్య సంబంధిత అధికారులు, రెండు గ్రామాలు రైతులతో విడతల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. మద్దిగుండం చెరువు నుండి మోటార్లతో పైపుల ద్వారా సాగునీరును సుంకేసుల గ్రామానికి చెందిన కొందరు రైతులు వాడుకోవడంతో జలకనూరు గ్రామానికి చెందిన రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కొన్ని నెలలుగా సాగు నీరు వాడకంపై రెండు గ్రామాల మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు జరిగి, సమస్య అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్ళింది. అప్పుడు సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు రెండు గ్రామాల రైతులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా, సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది. అనంతరం జలకనూరు గ్రామానికి చెందిన రైతులు ఇటీవల జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యను తెలియపరచగా, వెంటనే సమస్య పరిష్కారానికి మార్గం చూడాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించింది. దీంతో సంబంధిత అధికారులు బుధవారం రెండు గ్రామాల రైతులతో మరోసారి చర్చించి వారి అభిప్రాయాలను సేకరించింది. ఈ సందర్భంగా జలకనూరు గ్రామాల రైతులు మాట్లాడుతూ తాము ఆయకట్టుదారులమని వాడుకునే హక్కు మాకు ఉంది, ఇతరులు చెరువు నీరు వాడితే సాగునీరు కొరతతో తమ పంటలు పండక నష్టపోతున్నామన్నారు. వెంటనే చెరువుకు ఏర్పాటు చేసుకున్న పైపులు మోటార్లను తొలగించాలన్నారు. అదేవిధంగా సుంకేసుల గ్రామ రైతులు మాట్లాడుతూ మా గ్రామం పొలాల్లో మద్దిగుండం చెరువు నిర్మాణం చేపట్టారని, ఆ నీరు ఎందుకు వాడుకోకూడదని ప్రశ్నించారు? మేము దాదాపు 25 సంవత్సరాలుగా చెరువు నుండి నీరు వాడుకుంటున్న వారు అప్పట్లో అభ్యంతరం ఎందుకు వ్యక్తం చేయలేదన్నారు. ఇప్పుడు మేము లక్షల పెట్టుబడి పెట్టి పైపులు, మోటార్లను ఏర్పాటు చేసుకున్నాక వాటిని తొలగించాలంటే ఎలా అని రైతులు అంటున్నారు. ఎస్ ఆర్ బి సి కాల్వకు వారు ఎలా మోటార్లు వేశారని రైతులు అంటున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి, ఆర్డిఓ, సీఐ మాట్లాడుతూ ఇది చాలా సున్నతమైన సమస్య, ఇరు గ్రామాల రైతులకు సంబంధించినది చెరువు నీరు వాడుకునే హక్కు జలకనూరు రైతులకు ఉందనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే సుంకేసుల గ్రామ రైతులు ఇప్పటికే మోటార్లు పైపులు వేశారన్నారు. ఇప్పటికిప్పుడు వాటినే తొలగించాలంటే కుదరదు, కొంత సమయం కావాలన్నారు. రైతుల మధ్య నెలకొన్న ఈ సమస్యలో క్షేత్రస్థాయిలో రాజకీయం కూడా కలిసిపోవడంతో వారితో సమస్య పరిష్కారానికి చర్చిస్తామని అన్నారు. గ్రామాల మధ్య మనస్పర్థలు పెరగకూడదు, అందరితో చర్చించి ప్రస్తుతం ఉన్న మోటార్లకు న్యాయం చేసేలా ప్రయత్నిస్తాం. ఇది సలహా మాత్రమే కానీ మా జడ్జిమెంట్ కాదని అన్నారు. ఈ సమస్యలో మొదట పరిష్కారం కావాల్సింది చెరువు తూముల మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రైతులందరూ ఏకమై తూముల సమస్య ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటే అందరికీ మేలు కలుగుతుంది. ఈ సమస్యకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథ రామయ్య, ఎస్సైలు ఓబులేసు, శరత్ కుమార్ రెడ్డి,డిటి శానవాజ్, ట్రాన్స్కో ఏఈ క్రాంతి కుమార్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిఘా..మరింత పటిష్టం..!

: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..
- జిల్లా వ్యాప్తంగా రాత్రి పగలు తనిఖీలు ముమ్మరం..
- సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేరాలు నియంత్రణ..
- అకస్మీకంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీల్..

కోసిగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా నిఘా మరింత బలోపేతం చేయనున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీల్ పేర్కొన్నారు..రాత్రి, పగలు గస్తీ కాస్తూ తనిఖీలు ముమ్మరంగాచేపట్టడంతో పాటు చట్ట వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపనున్నట్లు ఎస్పీ స్పష్టం చేసారు..బుధవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీల్ కోసిగి పోలీసు స్టేషన్ను అకస్మీకంగా తనిఖీ చేసారు.. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను పరిశీలించి నేరాల గురించి ఆరా తీసారు..సర్కిల్ పరిధిలోనిపలు సమస్యాత్మక గ్రామాలు గురించి సిఐ మంజునాథ్ను అడిగి తెలుసుకునా న్నరు.. అలాగే ఈ నెల 17వ తేదిన జరుగుతున్న కోసిగి రేణుకా ఎల్లమ్మరథోత్స వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిఐ, ఎస్ఐలకు ఆదేశించారు.. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రాత్రి పూట, రోడ్లపై తిరుగుతున్న వ్యక్తులపై స్పెషల్ పార్టీ పోలీసులతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.. అలాగే ఎన్ఫోర్మెంట్ విధులను విస్తృతంగా పెంచి జిలా వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.. నేరనియంత్రణ చేస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు తావు లేకుండా ఉక్కుపాదం మోపి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామనన్నా న్నరు..బహిరంగప్రదేశాలల్లో మద్యం సేవించేవారిపై కూడా నిఘా ఏర్పాటు చేసామనా న్నరు..ముఖ్యంగా సైబర్ క్రైమ్, లోన్యాప్, హెల్మెట్ధారణ, రహదారి భద్రతానియమాలు కొత్త క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు.. అసాంఘీక కార్యకలాపాలపై చట్ట వ్యతిరేక కలాపాలపై ఉపేక్షించేది లేదని ఇందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారిపైనా అయినా చట్ట ప్రకారంకఠిన చర్యలు తప్పవని తెలిపారు.. ప్రతి వ్యాపార దుకాణాలు, సంస్థలు తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే కోసిగి గ్రామంలోకూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఆయా స్టేషన్లలో కొరతగా ఉన్న పోలీసు సిబ్బందిని త్వరలో పూర్తి స్థాయిలో నియమిస్తామని, కోసిగిలాంటి పోలీసు స్టేషన్కు కూడా పూర్తి స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు..ఈ సమావేశంలో ఎమ్మిగనూరు డీఎస్పీఉపేంద్రబాబు, కోసిగి సిఐ మంజునాథ్, ఎస్ఐ చంద్రమోహన్, ఏఎస్ఐలు, హెడ్కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొనా న్నరు..



# రైస్ మాఫియా.. గ్యాంగ్ వార్..!

(మొదటి పేజీ తరువాయి ) :

కర్నూలు నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతానికి చెందిన రెడ్డి అనే వ్యక్తితో పాటు సంతోష్ నగర్ ప్రాంతంలోని ఒక రైస్ మిల్లు నడిపే శరణయ్యలు దందా నడిపారు. రేషన్ డీలర్ల నుంచి తక్కువ రేట్ కి బియ్యం కొనడం.. పక్క రాష్ట్రాలకు అమ్మడం వారి పని. కాలం మారడంతో రేషన్ డీలర్లతో పాటు ఎండియు వాహనాల ఆపరేటర్ల నుంచి బియ్యం కొన్నారు. ఇలా అక్రమంగా ఎనిమిది రూపాయల నుంచి పది రూపాయల వరకు బియ్యాన్ని కొని, వాటిని పాలిష్ చేసి ఎక్కువ ధరలకు ఇతర ప్రాంతాలకు అమ్మేవారు. ఈ వ్యవహారం పోలీసులకు కూడా తెలిసిందే. వారి అక్రమ రవాణా పై గతంలో ఎన్నోసార్లు కేసులు కూడా నమోదయ్యాయి. కొన్ని పర్యాయాలు కర్నూలు నగరంలో సేకరించిన రేషన్ బియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర పరిధిలోని రైస్ మిల్లులకు తరలించేవారు. మరికొన్ని పర్యాయాలు ఇటు కర్ణాటక అటు కాకినాడల వైపు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించేవారు. ఈ దందా ఎంత లాభదాయకమో కొందరు రౌడీషీటర్లకు కొందరు చోట రాజకీయ నాయకులకు తెలిసిపోయింది. దీంతో తామే ఆ దందా నడుపుకుంటా ముందుకు వచ్చారు. ఈ వ్యవహారంలో సదరు రెడ్డి చాలా వరకు వ్యాపారం తగ్గించుకున్నాడు. శరణయ్య. మాత్రం కొత్త గ్యాంగ్ తో కూడా టై అప్ అయినట్లు తెలుస్తోంది. ఈ కొత్త గ్యాంగులు రేషన్ షాప్ ల నుంచి బియ్యం సేకరిస్తున్నాయి. అందులో స్టోర్ డీలర్ నుంచి కొంత సేకరిస్తుండగా.. మరికొంత ఎండీయూ వాహనాల ఆపరేటర్ల నుంచి సేకరిస్తున్నారు. ఇక్కడే అసలు వివాదం మొదలైంది. ప్రస్తుతం ఈ కొత్త గ్యాంగులలో కర్నూలు పరిధిలో ఒక గ్యాంగ్, పాణ్యం పరిధిలో మరో గ్యాంగ్ పుట్టుకొచ్చాయి. కర్నూలు పరిధిలోని బుధవార పేట ప్రాంతంలోని భాష అనే వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఇక పాణ్యం పరిధిలో డోన్ ప్రాంతానికి చెందిన ఒక రాజకీయ నాయకుడి సమీప బంధువు కొందరు రౌడీషీటర్ల సహకారంతో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. అయితే ఇరు ప్రాంతాల వ్యక్తులు ఆయా ప్రాంతాల రాజకీయ నాయకుల అనుచరులమంటూ ఆ నాయకుల పేరు ప్రతిష్ట మంటగల్పుతున్నారు. ఈ రెండు గ్రూపుల సమస్య ఏమిటంటే స్టోర్ డీలర్లు కానీ ఎండియూ వాహన ఆపరేటర్లు గాని తమకే బియ్యం అమ్మాలంటే తమకే బియ్యం అమ్మాలంటు పట్టుపట్టారు. దీంతో రెండు గ్యాంగులకు వివాదం పెరిగింది. ఇందులో బుధవార పేటకు చెందిన భాషను డిసెంబర్ నెలలో ఒక పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. పాణ్యం ప్రాంత గ్యాంగుకు సహకరించాలని నచ్చజెప్పారు. భాష ఒప్పుకోకపోవడంతో పోలీస్ స్టైల్ లో బెదిరించారు. వినకపోవడంతో రోజూ స్టేషన్ కు రావాలంటూ వార్నింగ్ ఇచ్చారు. ఉదయం స్టేషన్ కి వెళ్లడం.. రాత్రి వరకు స్టేషన్ లో ఉండడం... రాత్రి ఇంటికి వెళ్లి ఉదయాన్నే రావడం పనిగా పెట్టారు. అలా వారం పది రోజుల పాటు అతనిని తిప్పారు. అయితే సదరు స్టేషన్లో భాషా పై ఎలాంటి ఫిర్యాదు లేదు. ఎఫ్ఐఆర్ లేదు. కేవలం రేషన్ మాఫియాకు సహకరించడం మాత్రమే ఉంది. చివరకు పోలీసుల ఒత్తిడికి కొంతవరకు సరే అని ఒప్పుకున్న భాష బయటకు వచ్చాక తాను ఒక మంత్రిగారి అనుచరుడు అంటూ హంగామా చేశాడు. ఏకంగా బుధవారం పేటలో అక్రమ బియ్యం నిల్వ ఉంచేందుకు గోడౌన్ ఏర్పాటు చేసుకున్నాడు. అక్కడ గోడౌన్ ఉన్న విషయము... అక్కడ నుంచి బియ్యం తరలి వెళ్లడం... సంబంధిత పోలీసులకు తప్ప ప్రజలకు అందరికీ తెలుసు. ఇక్కడ ఇంకో విశేషమేమిటంటే సంబంధిత పోలీస్ స్టేషన్ పోలీసులకు మాత్రమే ఆ విషయం తెలియదు. సమీప పరిధిలోని ఇతర పోలీస్ స్టేషన్లో వారికి ఆ విషయం బహు బాగా తెలుసు. ఆ క్రమంలో గోడౌన్ నుంచి సరుకు బయటకు వెళ్లడం తెలిసి తమ పరిధిలోకి వచ్చేవరకు వేచి ఉండి అప్పుడు అరెస్టు చేస్తున్నారు. అలా గత వారంలో వన్ టౌన్ పోలీసులు 90 రైస్ ప్యాకెట్లు పట్టుకున్నారు. కర్నూలు నగరం నుంచి ప్రతినెల 2000 నుంచి 3000 రైస్ ప్యాకెట్లు బ్లాక్ మార్కెట్కు తరలిపోతున్నట్లు అంచనా. ఇందులో స్టోర్ డీలర్ల కన్నా ఇంటింటికి బియ్యం సరఫరా చేసే ఎండియు వాహనాల ఆపరేటర్లు కీలకంగా మారారు. కొందరు ఆపరేటర్లు రైస్ మాఫియా నుంచి రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయల వరకు అడ్వాన్సులుగా తీసుకున్నట్లు చర్చ నడుస్తోంది. ఆ వాహనాల ద్వారా రైస్ అక్రమార్గానికి చేరడం.. అక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నట్లు సమాచారం. కాగా సంబంధిత సివిల్ సప్లై అధికారులు ఎండియు వాహనాలను ఎప్పుడు తనిఖీ చేస్తున్నారు. ఇప్పటివరకు ఎన్ని వాహనాలను తనిఖీ చేశారు. ఎన్ని వాహనాల్లో లోపాలు గుర్తించారు. అనే విషయం ష్.. గప్ చుప్ . ఇంకా గట్టిగా అడిగితే అసలు రేషన్ షాప్ ల నుంచి బియ్యం పక్కదారి పట్టడమే లేదని సివిల్ సప్లై అధికారులు దబాయిస్తున్నారు. వారి దబాయింపు నిజమే అయితే మరి తరచుగా అక్రమ రవాణాల్లో పట్టుబడుతున్న బియ్యం ఎక్కడివి అనే ప్రశ్నకు సమాధానమే ఉండదు. అయితే ఇక్కడ సివిల్ సప్లై అధికారులకు నెలవారి మామూలు ఇస్తున్నామని కొందరు బహిరంగంగా మాట్లాడుతున్నారు. అందుకే వారు తనిఖీలు చేయరని చెబుతుంటారు. ఇక్కడ విశేషం ఏమిటంటే అక్రమ రేషన్ బియ్యం ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు లేదా, విజిలెన్స్ మరియు పోలీసు తనిఖీలలో మాత్రమే పట్టుబడుతున్నాయి. సివిల్ సప్లై తనిఖీలలో బియ్యం తక్కువ గా ఉన్నాయని కానీ, అక్రమ రవాణా అయ్యాయని కానీ కేసులు నమోదైన దాఖలాలు నామ మాత్రమే. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనిఖీలతో రేషన్ బియ్యం అక్రమ రవాణా పెద్ద చర్చనీయాంశంగా మారినప్పటికీ, కర్నూలు జిల్లా అధికారులు ఆ విషయం తమకు సంబంధం లేదన్న చందంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రేషన్ బియ్యం అడ్డదారిలో అక్రమార్కుల వద్దకు చేరుతూనే ఉన్నాయి. అధికారుల పనితీరే ఇందుకు కారణమనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇక గ్యాంగుల వ్యవహారం తీసుకుంటే గ్యాంగ్ నడపాలంటే ప్రధాన అర్హత మర్డర్ చేసి ఉండాలి... లేదా రౌడీషీటర్ అయి ఉండాలి అనే కోణంలో రేషన్ మాఫియాలో రౌడీషీటర్లు, మర్డర్ కేసు నిందితులు హవా నడుపుతున్నారు. ఈ మధ్యకాలంలో కర్నూలు జిల్లాలో రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ నాయకుల ఫోన్ కాల్స్ మీద కరెన్సీ నోట్ల మీద ఆధారపడి ఉండటంతో... రౌడీషీటర్లు బయట రాజ్యమేలుతున్నారు. అదే కోణంలో రేషన్ మాఫీయాను శాసిస్తున్నారని బహిరంగ చర్చ జరుగుతుంది. ఈ వ్యవహారం ఇలాగే ముందుకు సాగితే దాడులు, ప్రతిదాడులు, అంతకుమించి నేరాలు కూడా జరిగే అవకాశం ఉందనటంలో అతిశయోక్తి లేదు. గతంలో కర్నూలు జిల్లా ఎస్పీగా సుధీర్ కుమార్ రెడ్డి పని చేసిన కాలంలో స్టోర్ నుంచి రేషన్ బియ్యం లబ్ధిదారులు తీసుకోకపోతే రేషన్ షాప్ లోనే మగ్గిపోయాయి తప్ప, అక్రమ మార్గంలో బయటకు వెళ్లలేదు. ఆ ఎస్పీ పనితీరు అలా జిల్లాలో ఒక బ్రాండ్ గా నిలిచిపోయింది. ఆయన తర్వాత పనిచేసిన ముగ్గురు ఎస్పీలు ఆ వ్యవహారం పై పట్టు సడలించారని చెప్పవచ్చు. దీంతో రేషన్ బియ్యం అక్రమ దందా మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా విచ్చలవిడిగా జరుగుతుంది. ఇందులో అందాల్సిన అందరికీ అందాల్సినవి అందుతునట్లు కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రేషన్ మాఫియాకు చెక్ పెట్టకపోతే విపరీత పరిస్థితులు వచ్చే అవకాశం ఉంది.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి ఆహ్వానం

– శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్ల కళ్యాణ రథ వసంతోత్సవం తెప్పోత్సవముల ఆహ్వానపత్రికను ఆవిష్కరించిన బీసీ రాజారెడ్డి

– బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు బుధవారం బీసీ రాజారెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని యాగంటి క్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. అలాగే బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్ల కళ్యాణ, రథ, వసంతోత్సవ, తెప్పోత్సవముల ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు వంటి సుదూర ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తారని వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉంటుందన్నారు. అదే విధంగా శ్రీ స్వామి అమ్మవార్ల దివ్యదర్శనం కోసం వచ్చే భక్తుల కొరకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేసి త్వరితగతిన దర్శనం అయ్యేలా చూడాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా ఆలయ పరిసర ప్రాంతాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, భక్తులకు తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గత నవంబర్ నెలలో జరిగిన కార్తీక మాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారని వారిని అభినందించారు. అంతే ధీటుగా శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని సూచించారు.

## పెట్నికోట పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం కొలిమిగుండ్ల మండల అధికారులు తహసీల్దార్ బాలీశ్వరరెడ్డి, ఎంపిడివో ప్రసాదరెడ్డి, మండల విద్యాధికారి అబ్దుల్ కలాంలు పాఠశాలను సందర్శించి పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ గుప్తా, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాలకు రూ.20వేలు విరాళాన్ని అందజేసిన రిటైర్డ్ ఐజీ మహమ్మద్ ఇగ్బాల్ :** మండల పరిధిలోని పెట్నికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రిటైర్డ్ ఐజీ మహమ్మద్ ఇగ్బాల్ రూ.20వేలు విరాళాన్ని అందజేశారు. పాఠశాలలో గ్రిల్స్ సమస్యను పాఠశాల హెచ్ఎం సుధాకర్ గుప్తా మహమ్మద్ ఇగ్బాల్ దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించిన ఆయన గ్రిల్స్ ఏర్పాటు కోసం ఇరవై వేలు తన సొంత నిధులు అందజేశారు. అలాగే పలు పాఠశాలలకు క్రీడా పరికరాలు అందించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారింగా నిర్వహించాలి

: శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి..15 సెలవు దినంగా ప్రకటించాలి



**ఆత్మకూరు ఫిబ్రవరి12 ప్రభాతవార్త :** బంజారాల జాతిపిత ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ అన్నారు.బుధవారం పట్టణంలోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జవహర్ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం జాతిపిత,సేవాలాల్ మహారాజ్ జన్మదినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కొనియాడారు , శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి..15 సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలని తెలిపారు , శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పుట్టుకతోనే సంపూర్ణ జ్ఞానం కలిగిన వాడని,సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి వారిని చైతన్య పరచి వారిని మంచి మార్గంలో నడిపించారని,బంజారా జాతి ప్రజల హక్కుల కోసం బ్రిటిష్ వారితో పోరాడారని,బంజారా ప్రజలను ఒక మంచి మార్గంలో నడిపించారని, సత్యమే పలకాలని, అహింసా మార్గంలో నడవాలని అనేక మంచి మాటలు చెప్పారని గుర్తు చేశారు , ఆయన జయంతిని బంజారా జాతి ప్రజలు ఒక పండుగలాగా జరుపుకుంటారని సూచించారు

## రాష్ట్రంలో అన్ని శాఖల ఉద్యోగులకు ఉద్యోగ భృతి కరువు భత్యం చెల్లించాలి

: తాలూకా అధ్యక్షులు కల్లూరి పెద్ద మస్తానయ్య



**ఆత్మకూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని శాఖల ఉద్యోగులకు తక్షణమే ప్రభుత్వం ఉద్యోగ భృతి కరువు భత్యం పెండింగ్ లో ఉన్న ఈపీఎఫ్ లో ఐ ఆర్ ఐ త్వరలో చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశము నిర్వహించడం జరిగిందని తాలూకా అధ్యక్షు లు కల్లూరి పెద్ద మస్తానయ్య అధ్యక్షతన లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప సభ అధ్యక్షులు బేతం శ్రీనివాసులు ఉపాధ్యక్షులు ఈడిగ వెంకటరమణ, పి గుర్రప్ప, సహ కార్యదర్శి ఎం జనార్దన్ రావు మరియు ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులతో పలు కీలక అంశాలను చర్చించారు ముఖ్యంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులకు . గవర్నమెంట్ ప్రావిడెంట్ ఫండ్, సరెండర్ లీవ్స్, కరువు భత్యము, బకాయిలు త్వరగా చెల్లించి వీటితోపాటు మధ్యంతర భృతి త్వరగా ప్రకటించాలని తీర్మానం చేయడం జరిగిందని వివరించారు రాష్ట్రంలో అన్ని శాఖల్లో పనిచేసి ఉద్యోగుల సమస్యల కోసం అన్ని విధాలుగా ముందుంటామని వివరించారు

## విష సర్పం కాటుకు.. యువకుడికి తీవ్ర అవస్థత

: పట్టణంలోని ఏకలవ్య నగర్ లో శివ అనే యువకుడికి విష సర్పం కాటు

: మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు



**ఆత్మకూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** మనిషికి ప్రమాదం ఏ క్షణమైనా జరగవచ్చు అనే విషయం రుజువైంది బుధవారం పట్టణంలోని ఏకలవ్య నగర్ లో నివాసం ఉంటున్న కలంగిరి శివ అనే యువకుడికి రక్త పింజరి విష సర్పం కాటు వేసిన సంఘటన చోటుచేసుకుంది బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఏకలవ్య నగర్ లో నివాసముంటున్న శివ తన ఇంటి ముందుకి వెళ్లే క్రమంలో బండలు బీటలు వారి పొరలు పొరలుగా ఉండడంతో చీకట్లో ఆ బండల పొరల్లో దాగి ఉన్న రక్త పింజరి విష సర్పం శివ అరికాలు కు కాటు వేయడంతో వెంటనే శివను ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు తీవ్ర అవస్థకు గురవుతున్న శివకు మెరుగైన వైద్యం అందించేందుకు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు బంధువులు తెలిపారు ఇంటి ముందరనే విష సర్పం కాటు వేసిన విషయాన్ని తెలుసుకున్న స్థానికులు వెంటనే ఆ పామును పట్టుకొని వైద్య చికిత్స అందించడం ప్రారంభించారు విష సర్పం కాటు వేయడంతో శివ తల్లిదండ్రులు బంధువులు భయాందోళనకు గురవుతున్నారు రాత్రివేళ సమయంలో పట్టణంలో విష సర్పాల మధ్య ఏకలవ్య నగర్ కాలనీలో జీవనం కొనసాగించాల్సిన దుస్థితి నెలకొందని శివ బంధువులు వాపోయారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉచిత కంప్యూటర్ శిక్షణ

**బనగానపల్లె, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** బనగానపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ నందు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ మరియు అసిస్టెంట్ టెక్నిషియన్ కంపుటర్ హార్డ్వేర్ కోర్సులకు మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వబడునని, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతి యువకులు వారి పేర్లను నమోదు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లలిత, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. కావునా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పదవ తరగతి ఆ పై చదివిన వారు, వయస్సు 18 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 9705998056, 8688651650 నంబర్లను సంప్రదించాలన్నారు.

## విధులకు డుమ్మా కొడుతున్న అంగన్వాడి కార్యకర్తలు

**పత్తికొండ,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** మండల పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో సమయపాలన పట్టించుకోకుండా విధులకు దుమ్మా కొడుతున్నారనే వినిపిస్తున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడున్నర వరకు అంగన్వాడీ కార్యకర్తలు విధులు నిర్వహించాలి, అయితే వారు పట్టించుకోవడంలేదని, విధులకు హాజరైనట్లుగా పోటోలు అప్లోడ్ చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్లు, ప్రాజెక్టు అధికారి ఎంత మంది పిల్లలు అంగన్వాడీ వస్తున్నారో వారికి తెలియదు.సెంటర్లో రైమ్స్ కాని ఆట బొమ్మలు కాని ఏ ఫ్రీ స్కూల్ పట్ల విద్యార్థులు, బేసిక్ క్లాస్ రూములోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫ్రీస్కూల్ ఏర్పాటు చేస్తే ప్రాజెక్టు అధికారులు సూపర్‌వైజర్లు అంగన్వాడఅఈ కేంద్రాలపైనా కన్నెత్తి కూడా చూడడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీచర్లు ఆయాలు ఇష్టారజ్యంగా వ్యవహరిస్తున్న అధికారం యంత్రాంగం మాత్రం చోధ్యం చూస్తున్నదని చిన్నారుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు.

## తనను అకారణంగా తొలగించారు న్యాయం చేయండి

వెల్దుర్తి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



మండలంలోని చెర్లకొత్తూరు గ్రామంలో విఓఏగా పనిచేస్తున్న తనను అకారణంగా రాజకీయ ఒత్తిళ్ల కారణంగా తొలగించారని తనకు న్యాయం చేయాలని ఈడిగ రాజేశ్వరమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ తాను ఈ విషయంపై కోర్టును ఆశ్రయించానని తనకు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులు వచ్చినను ఆ ఉత్తర్వులను సంబంధిత అధికారులకు చూపినను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో బుధవారం వెలుగు సిసి శివన్న ఆధ్వర్యంలో గ్రామైఖ్యసంఘం సమావేశం జరుగుతున్న తరుణంలో విఓఏగా తొలగించిన ఈ.రాజేశ్వరమ్మతో పాటు మరికొందరు గ్రామైఖ్యసంఘం మహిళలు ప్రశ్నిస్తూ ప్రస్తుతం విఓఏగా విధులు నిర్వహించాల్సిన మహిళ కాకుండా మరో వ్యక్తి విధులు నిర్వహిస్తుండడాన్ని సిసి దృష్టికి వారు తీసుకెళ్లగా ఆ మహిళకు సంబంధించిన వారు వాగ్వివాదానికి దిగారన్నారు.దీంతో సమావేశం కాస్తా రసాభాసగా జరిగిందని తెలిసింది.తాను కోర్టు ఉత్తర్వుల కాపీని తీసుకొని మండల అధికారులు,జిల్లాకలెక్టర్,ఏపిడిని సైతం కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించానని వారు విచారించి తనకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు సూచించినను తనకు న్యాయం జరుగలేదన్నారు.

## క్యాన్సర్ సర్వేను పూర్తిస్థాయిలో చేపట్టాలి

– నోడల్ అధికారి రఘు



**సిబెళగల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిధిలో క్యాన్సర్ సర్వేను వైద్య సిబ్బంది పకడ్బందిగా పూర్తిస్థాయిలో చేపట్టాలని నోడల్ అధికారి డాక్టర్ రఘు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అలాగే సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న ఎన్‌సిడి-సిడి వ్యాధుల స్క్రీనింగ్‌ను కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంక్రమిత వ్యాధులైన రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాయ ముఖద్వార క్యాన్సర్ సర్వే నిర్వహించి అనుమానితులను గుర్తించాలన్నారు. గత సంవత్సరం నవంబర్ 14వ తేదిన ప్రారంభమైన స్క్రీనింగ్ కార్యక్రమం 10నెలల పాటు కొనసాగుతుందని తెలిపారు. స్క్రీనింగ్‌లో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు క్యాన్సర్ వ్యాధి దుష్ప్రభావాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారందరికి రక్తపోటు, మధుమేహం, రక్తహీనత పరీక్షలు, 30 సంవత్సరాలు దాటిన వారందరికి రొమ్ము, నోటి, గర్భాశయపు ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలు వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పలు రకాల ఆరోగ్య పరీక్షలు చేయాలని మరియు నిర్ణీత లక్ష్యాలను చేరుకోనేలా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిచంద్రుడు, సామాజిక ఆరోగ్య అధికారి, సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయబావిలో పడి వ్యక్తి మృతి

చాగలమర్రి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త




మండలకేంద్రమైన చాగలమర్రి కూలూరురస్తాలో ఉన్న వ్యవసాయబావిలో పడి బుధవారం అబ్దుల్లా అలియాస్ బాబు బుధవారం మృతిచెందారు. స్థానికులు, పోలీసులు వివరాల మేరకు మల్లివేముల బస్టాండు సమీపంలో నివాసముంటున్న అబ్దుల్లా అదే ప్రాంతంలో పదేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. మృతుడు స్థానిక విద్యుతు కార్యాలయంలో బిల్లులు కొట్టేందుకు ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తు జీవనం సాగిస్తున్నారు. గత కొంతకాలంగా భార్య భర్తల మధ్య సఖ్యత లేకపోవడం వల్లనే బుధవారం బావి వద్దకు చేరుకుని మందుసేవించి పాదరక్షలు బయట వదిలి బావిలో దూకి మృతిచెందారు. పరిసరాల్లోని రైతులు మోటారుసైకిలు అక్కడ ఉండటం, పాదరక్షలు గుర్తించి మృతిచెందారనే సమాచారాన్ని పోలీసులకు అందించారు. సమాచారం అందుకున్న ఎఎస్ఐ నబీరసూల్ పోలీసు సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకుని బావిలో మృతదేహం బయటకు తీసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బాబు బావిలో పడి మృతిచెందిన విషయం తెలుసుకున్న కుటుంబీకులు బావి వద్దకు చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 15 నుంచి కోరుమానుపల్లెలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ వేడుకలు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో వెలసిన పురాతన శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకలు ఈనెల 15వ తేది నుంచి వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు బుధవారం తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ధ్వజస్తంభ, శిఖర, విగ్రహ, ప్రాణ యంత్ర ప్రతిష్ఠలు, మహారుద్రాభిషేక హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 15వ తేది నుంచి 17వ తేది వరకు ప్రతిష్ఠ ఉత్సవాలు జరుగుతాయని గ్రామ పెద్దలు తెలియజేశారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి సహస్ర దీపాలంకరణ సేవ



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు బుధవారం మాఘమాస పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారికి వైభవంగా పల్లకి సేవ, సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవిరాట్‌ను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవను నిర్వహించారు. తదనంతరం అమ్మవారికి ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కామేశ్వరమ్మ, ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంకు డమరుకం బహుకరించిన భక్తుడు

గోనెగండ్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



గోనెగండ్ల గ్రామ సమీపంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంకు దమరుకంను ఫార్మసిస్ట్ కృష్ణయ్య,తన కుమారుడు ప్రదీప్ దంపతులు, కుటుంబసభ్యులతో కలిసి బహుకరించారు. వారు మాట్లాడుతూ మండలంలో దాదాపు ఐదు సంవత్సరాల నుంచి ప్రతి దేవాలయానికి దమరుకంలను బహుకరిస్తున్నారని అన్నారు.ఈ సంవత్సరం గోనెగండ్ల గ్రామ సమీపంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంకు దమరుకం అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.నాగేష్‌రెడ్డి,దోమ నరసయ్య,దోమ నాగరాజు,ప్రదీప్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఖురాన్ గ్రంధాన్ని చూడకుండా చదివిన పదేళ్ల బాలుడు



**గోనెగండ్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని నూరాణి మసీదులో నిర్వహిస్తున్న మదరసా ఇస్లామియా సుల్తానుల ఉలూమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ బాలుడు పవిత్ర గ్రంథం ఖురాన్‌ను పఠించి ఆశ్చర్యపరిచాడు.మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామానికి చెందిన పదేళ్ల బాలుడు హాఫీజ్ సలీం. హాఫీజ్ సలీం 30 అధ్యాయాల ఖురాన్ గ్రంథాన్ని 10 గంటల్లో చూడకుండా పఠించాడని మత పెద్దలు మౌలానా ముఫ్తీ అబ్దుల్లా ఇనాయతుల్లా సాబ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను,దైవచింతన,పాపబీతి కలిగి వుండాలని అన్నారు.అందురూ కలిసిమెలిసి సోదర భావంతో జీవనం సాగించాలని తెలిపారు. చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచి అలవాటులను నేర్చుకొని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

## ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి


**దేవనకొండ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పత్తికొండ తాలూకా ప్రభుత్వ పెన్షన్ సంఘం అధ్యక్షుడు టి .ఎండి. హుస్సేన్ అన్నారు.గత ప్రభుత్వం ప్రభుత్వ పెన్షనర్ల క్వాంటం శాతం తగ్గించినది,హెల్త్ స్కీమ్ విషయంలో పెన్షనర్లు సరైన విధానం లేక ఆసుపత్రుల్లో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమ ంలో జయరాములు,కార్యదర్శి, వైకంఠ ప్రతాప్ ,కోశాధికారి,కార్యవర్గ సభ్యులు ఉచ్చిరప్ప,పెద్దయ్య,మహబూబ్ సాహెబ్,వీరస్వామి,నరసింహ మూర్తి,కిష్టప్ప,బజారి పాల్గొన్నారు.

## క్లస్టర్ యూనివర్శిటి మొదటి సెమిస్టర్ డిగ్రీ ఫలితాలు విడుదల



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్శిటి మొదటి సెమిస్టర్ డిగ్రీ ఫలితాలు వైస్ ఛాన్సులర్ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ బుధవారం విడుదల చేశారు. ఈపరీక్షలు డిసెంబర్‌లో నిర్వహించామని మొత్తం 872 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 415 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని క్లస్టర్ యూనివర్శిటి డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.కే నాగరాజుశెట్టి తెలిపారు. రివాల్యుయేషన్‌కు అప్లయి చేసుకునే విద్యార్థులు ఫిబ్రవరి 21లోపు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో కంట్రోల్ అఫ్ ఎగ్జామినేషన్స్ డా.కె బాలసుబ్రమణ్యం, డా.ఏ విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఐడి పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి




**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** రైతులు ప్రభుత్వ ఐడి నంబర్ పొందేందుకు తమ వివరాలను సచివాలయంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్‌లకు తెలియజేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఫణిశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం భానకచెర్ల, వేంపెంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి హేమలత, మండల వ్యవసాయ అధికారి ఫణిశ్వర్‌రెడ్డి రైతులకు సూచనలుచేశారు. రానున్న కాలంలో రైతులు రాయితీలు పొందాలన్న వివిధ పథకాలు పొందాలన్న ఐడి నంబర్ ద్వారా పొందాల్సి ఉంటుందన్నారు. అనంతరం మినుములో వచ్చు కాండపుఈగ నివారణ, బుడిద తెగులు నివారణ, కంది ఎండుతెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి దుర్గాచరణ్, ఉద్యాన సహాయకులు శ్రీవాణి, గాయత్రీ, వ్యవసాయ సహాయకులు షంషాద్ బేగంలు పాల్గొన్నారు.

# పంటలలో సస్యరక్షణతోనే అధికదిగుబడులు

**చాగలమర్రి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**
పంటలలో సస్యరక్షణ చేపడితేనే అధికదిగుబడులు సాధించవచ్చునని మండలవ్యవసాయాధికారి రంగనేతాజి సూచించారు. బుధవారం చాగలమర్రి మండలంలోని గొడిగనూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కజొన్న పంటలో చేపట్టవలసిన సస్యరక్షణను గురించి వివరించారు. సస్యరక్షణపై రైతులకు వివరిస్తూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యపై రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో భూమిగల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక




సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా సేవలను మరింత అందుబాటులోనికి తేవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు, రైతు గుర్తింపుసంఖ్య అన్నది రిజిష్టరు పోర్టరులో నమోదు చేసిన తర్వాత భూమి కల ప్రతిరైతుకు కేటాయింపబడుతుందన్నారు. ప్రభుత్వ పథకాల సబ్సిడీ, ఇతర వ్యవసాయ సేవలను పొందడానికి ఈసంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు, భీమా వంటి ప్రయోజనాలు అందుతాయన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటలబీమా, పంటరుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై యంత్రపరికరాలు, సూక్ష్మ సేద్యంపై రాయితీ, పంట రుణాలు, పెటుబడి పొందేందుకు ఈసంఖ్య ఉపయోగపడు తుందన్నారు. తద్వారా నేరుగా పథకాలు పొందవచ్చునని తెలియజేశారు. ఆధారు అనుసంధానికి పోన్ నెంబరు, భూమిరికార్డుల వివరములు, సమీప రైతు సేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలన్నారు. ప్రతి రైతు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయసిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజుల్లో వైద్య మిత్ర సమస్యలు పరిష్కరించాలి

**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**
ఏపీ వైద్య మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ ఈరోజు ఎన్టీఆర్ వైద్య సేవ లో 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న వైద్యమిత్ర టీం లీడర్లు మేనేజర్ ఉద్యోగ భద్రత మరి ఉద్యోగం ఒక్క విద్య విధానాలు



కోసం గతంలో సీఈఓ గా పనిచేసిన లక్ష్మీషా కు వినతి పత్రం ఇవ్వగా పరిష్కారం కోసం ఎదురు చూస్తుంటే సార్ ట్రాన్స్ఫర్ అయింది ఆయన ప్లేస్ లో సీఈఓ గా మంజుల మేడం రావడం జరిగింది ఈమెను కలిసి సమస్యలు వివరించడం జరిగింది. పరిష్కారానికి 15 రోజులు టైం ఇచ్చి అంతవరకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతోనూ ఉద్యోగానికి వెళ్తామని దశలవారీగా అధికారులకు సమస్యలను వివరిస్తామని ఏపీ వైద్యమిత్రాయం ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలిపారు

## రాబోవు రోజుల్లో విద్యాభివృద్ధి కొరకు కృషి

**– ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష,కార్యదర్శులు బసవరాజు,ఉమేష్**

**ఆలూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త**
ఆలూరు నియోజకవర్గంలో రాబోవు రోజుల్లో ఈ ప్రాంత విద్యాభివృద్ధి కొరకు ఎస్ఎఫ్ఐ పార్టీ కృషి చేస్తుందని ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష,కార్యదర్శులు బసవరాజు,ఉమేష్లు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆలూరు పట్టణంలో ఎస్ఎఫ్ఐ 8వ మండల మహాసభల సందర్బంగా ఆలూరు మండల నూతన కమిటీని 17మందితో ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఉమేష్,అధ్యక్షుడుగా బసవరాజు,




ఉపాధ్యక్షులుగా బోటయ్య,మణి,మల్లికార్జున,సహాయ కార్యదర్శులుగా ఉపేంద్ర,డాక్యా నాయక్,రవి నాయక్తో పాటు 9మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులుబసవరాజు,ఉమేష్లు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో విద్య పరంగా అత్యంత వెనుకబడిన ప్రాంతం ఆలూరు నియోజకవర్గం అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఉన్నత విద్య డిగ్రీ,ఐటిఐ కళాశాలలకు నేటికీ సొంత భవనాలు లేకపోవడం ఈ ప్రాంత ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాటాల కారణంగా ఐటిఐ కళాశాలకు స్థలం సమకూర్చారన్నారు. డిగ్రీ కళాశాలలో అదనపు కోర్సుల కొరకు కూడా పోరాడితే బికాం,బిఎస్సి అదనపు కోర్సులను ఏర్పాటు చేశారన్నారు. అయితే ప్రభుత్వ ఐటిఐ,డిగ్రీ కళాశాలలకు నిధులు కేటాయించకపోవడంతో సొంత భవనాలు లేక పాఠశాల తరగతి గదిలో కళాశాలలు కొనసాగుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో కేటాయించిన బడ్జెట్ పూర్తి నిర్మాణ పనులకు సరిపోకపోవడంతో నేటి కళాశాల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్రహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః**
ఆంధ్ర ప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య మరియు తిరుపతి బ్రహ్మణ సమాజం ఆధ్వర్యంలో ఈనెల 16న స్థానిక వైఖానస కళ్యాణ మండపం బైరాపట్టడ తిరుపతి నందు వైభవంగా బ్రహ్మణ రాష్ట్రస్థాయి వధూవరుల పరిచయ వేదిక జరుగుతుందని భోజనాంతరం ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామరాజు తెలిపారు. ఈసదవకాశాన్ని మీకుటుంబంలో వున్న వధూవరుల వివరాలను వేదిక వద్ద సమర్పించి మీ కుటుంబాల్లో వివాహాలు జరుగునట్లు వినియోగించుకోవాలన్నారు.

## 15న సంతమార్కెట్ వేలాలు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** నందికొట్కూరు పురపాలక సంఘంనకు చెందిన మార్కెట్ల వేలం 2025-2026 ఆర్థిక సంవత్సరంనకు గాను వారపు సంత,దిన కూరగాయాల మార్కెట్, బస్టాండు ఫీజులు,జంతు వధశాల మరియు మాంసపు మార్కెట్ సంభంధించి 15న ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం జైకిసాన్ పార్కు నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని కమీషనర్ ఎస్ బేబి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు సాల్వెన్సీ సర్టిఫికెట్తో వేలం నందు పాల్గొన వచ్చునని తెలిపారు.



## చిన్మయ పాఠశాలకు టీవీ అందజేత

**నంద్యాల టెక్కె, 12 ఫిబ్రవరి, ప్రభాతవార్త:**
నంద్యాల పట్టణంలోని చిన్మయ పాఠశాలకు బుధవారం భవనాశి ట్రస్టు తరుపున రూ.10వేలు విలువ చేసే టీవీని అందజేశారు. లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భవనాశి వెంకటసుబ్బయ్య,



వెంకమ్మ ట్రస్టు తరుపున లయన్స్క్లబ్ జిల్లా ఛైర్మన్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు భవనాశి నాగమహేష్ తన తండ్రి భవనాశి శ్రీరామమూర్తి జ్ఞాపకార్థం విద్యార్థులకు టీవీని అందజేశారు. ఈసందర్బంగా భవనాశి నాగమహేష్ మాట్లాడుతూ తన తండ్రి భవనాశి శ్రీరామమూర్తి లయన్స్క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని ఆయన స్పూర్తితోనే తాము కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్క్లబ్ ప్రతినిధులు నిజాముద్దీన్, మామిళ్ల నాగరాజు, కశెట్టి కృష్ణమూర్తి, బవిరిశెట్టి శ్రీకాంత్, కూరా ప్రసాద్, సందీప్, మేడా చంద్రశేఖర్, చిన్మయ పాఠశాల అధ్యక్షులు ఆంజనేయులు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**కొత్తపల్లె, ఫి బ్రవరి 12, ప్రభాతవార్తః**
భూమి గల ప్రతిరైతు రైతు విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ తెలిపారు.ఆయన బుధవారం మండలంలోని నందికుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా



ఆయన మాట్లాడుతూ రైతు విశిష్ట సంఖ్య నమోదుచేసుకోవడం ద్వారా ప్రభుత్వం నుంచే వచ్చే రాయితీలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మరియు పంట నష్టపరిహారం పొందవచ్చునా న్నరు. కావునా ప్రతిరైతు గ్రామ పరిదిలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలన్నారు. అనంతరం మినుము పంటలో వచ్చే తెగుళ్ల వాటి యాజమాన్య పద్దతులను రైతులకు వివరించారు. వేసవి కాలం సమీపిస్తున్నందున పొలాల్లో పంటపూర్తిచేసుకున్న రైతులు లోతు దుక్కులు చేసుకొని భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి శివకృష్ణ నాయక్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా భారతాల పుణ్యమి వేడుకలు

**కొత్తపల్లె, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కొత్తపల్లెలో జంబులమ్మ దేవాలయంలో భారతాల పుణ్యమి అయా గ్రామాల ప్రజలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి వడి బియ్యం, కుంకుమార్చన, పుష్పార్చన నిర్వహించారు. కొలిచిన వారందరికి కొంగుబంగారంగా అమ్మవారికి కాయకర్పూరం నైవేద్యం సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకునా న్నరు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జేఈఈ ఫలితాల్లో రావూస్ ప్రభంజనం

**నంద్యాల టెక్కె, 12 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ఈఏడాది ఎన్టీఏ ప్రకటించిన జేఈఈ ఫలితాల్లో రావూస్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి అద్భుత పర్సంటేల్ సాధించి ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ఛైర్మెన్ ఏఎంవీ.అప్పారావు, కళాశాల డైరెక్టర్ ఎ.మోనీచంద్ర తెలిపారు. రావూస్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈసందర్బంగా డైరెక్టర్ మోనీచంద్ర మాట్లాడుతూ గత 34సంవత్సరాలుగా ఫలితాలు ఏవైనా ర్యాంకులు సాధించడంలో తమ కళాశాల విద్యార్థులు ముందుంటారన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. రావూస్ కళాశాలలో జాతీయస్థాయి మెటీరియల్ అయిన సింగేజి కరికులమును బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రొడ్డ సుంకయ్య, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్పై విచారణ : ఏపీడి

**రుద్రవరం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః** మండల పరిధిలోని బీరవోలు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్పై ఏపీడి సాంబశివరావు బుధవారం విచారణ చేపట్టారు. ఈసందర బ్బంగా మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామి పథకంలో భాగంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ శ్రావణికి బదులుగా ఆమె తండ్రి పనిచేస్తున్నారంటూ డి మనోహర్ దేశాయి ఫిర్యాదుదారుని మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రావణితో పాటు కూలీలను విచారణ చేపట్టడం జరిగిందని విచారణ అనంతరం తదుపరిచర్యలు తీసుకుంటామని ఏపీడి తెలిపారు. ఆయన వెంట ఏపీఓ ప్రతాప్ తదితరులున్నారు.

## పీడీఎస్యూ సంస్థల విలీన సభను జయప్రదం చేయండి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త;** గడిచిన 50 యేళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యూ) సంస్థల విలీన సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు అఖండ, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అన్నారు. బుధవారం స్థానిక ఆదోని గర్ల్స్ కళాశాల విద్యార్థులతో పీడీఎస్యూ విలీన సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. చిన్న కారణాలతో 2013లో రెండుగా చీలిపోయి, కొంత నష్టాన్ని చవి చూసిందని, గత రెండేళ్లుగా రెండు సంస్థతో చర్చించుకున్న ఫలితంగా ఈనెల 14వ తేదీన నెల్లూరు నగరంలో ఏకం కాబోతున్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా ప్రయివేటీకరణ, విద్యాకాషాయికరణ ముమ్మరం చేసిందన్నారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా యూజీసీని సవరిస్తూ రాష్ట్రాల ఫెడరలల్హక్కులను దెబ్బ తీసేవిధంగా చర్యలు తీసుకుందన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధాని నరేంద్రమోదీ, నిరుద్యోగులకు మొండిచేయి చూపించారని ఆరోపించారు. కేంద్ర వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి కేవలం నాలుగు శాతం మాత్రమే నిధులు విడుదల చేయడం దుర్మార్గమన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని ఇంకా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న రూ.3 వేల కోట్లు ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. విలీన సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకురాలు శిరీష, వర్షిని, అఖీల, పవిత్ర, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఛలో సేవాగడ్ కార్యక్రమాన్ని విజయంతం చేయండి

**– ఏఐబిఎస్ఎస్**

**నందా ్యల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః**
సత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని నంద్యాల మండలం తాండలో వాల్ పోస్టర్లను ఆల్ ఇండియా బంజరా సేవా సంఘం నాయకులు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుత్తి వద్ద సేవా ఘాట్లో వెలసిన బంజరాల



ఆరాధన దైవం సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను ఈనెల 13,14,15 తేదిల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఉత ్సవాలకు వివిధ రాష్ట్రాలు తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర, రాజస్థాన్లలో వున్న బంజారాలు అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్వులు, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్, కలెక్టర్లు ఉన్నతాధికారులు ప్రముఖ బంజారా నాయకులు హాజరవుతారని తెలిపారు. వివిధ జిల్లాల నుండి బంజారాలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బంజారా కళాకారులతో ప్రత్యక్ష బంజారా కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో దుమావత్ స్వామి నాయక్ శ్రీశైలం నాయక్, కేతావత్ బాలా నాయక్, డివిఎంసి రమేష్ నాయక్, తిరుపాల్ నాయక్, ముని నాయక్, తిపా ్ప నాయక్, రవి నాయక్ విజయ నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రుణంతో ఆదాయాన్ని పెంచుకొని పేదరికాన్ని అధికమించాలి

**– డిఆర్డిఏ పీడీ శ్రీధర్రెడ్డి**

**ఆళ్లగడ్డ, ఫి బ్రవరి 12, ప్రభాతవార్తః** ప్రతి మహిళా తాము తీసుకున్న బుణంతో జీవనోపాధి ఏర్పాటు చేసుకొని తద్వారా కుటుంబ ఆదాయాని ్న పెంచుకొని పూర్తిగా పేదరికం నుండి బయటకు రావాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వైబి శ్రీధర్రెడ్డి తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డిఆర్డిఏ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ



సహకారంతో ఏపీఎం విజయగోపాల్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నంద్యాల డిఆర్డిఏ పథక సంచాలకులు వై బి శ్రీదర్రెడ్డి, ఎల్డిఎం రవీంద్రబాబు, స్కిల్ డెవలప్మెర్ మేనేజర్ శ్రీకాంత్రెడ్డి, ఐపిఓ ప్రసాద్లు హాజరయి శిక్షణ పూర్తిచేసుకున్న 40 మంది మహిళా సంఘ సభ్యులకు ప్రశంసపత్రాలు అందజేశారు. పీడీ శ్రీధర్రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా తాము తీసుకున్న రుణాలతో పేదరికాన్ని అధికమించి రుణాన్ని వందశాతం చెల్లింపుచేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిపిఎం బాబురావు, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్స్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## భూ అధార్తో రైతులకు తీరని నష్టం

**రుద్రవరం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః** భూ అధార్పేరుతో ఫార్మర్ రిజిస్టి అంటూ కేంద్ర ప్రభుత్వం రైతులకు తీరని నష్టం చేసేందుకు చర్యలు తీసుకోవడం సమంజసంగా లేదని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం



డిజిటల్ అగ్రిమిషన్ పేరుతో దేశంలో ఉన్న 11 కోట్ల మందికి పైగా రైతాంగం వివరాలను డిజిటలైజేషన్చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని అందుకోసం బడ్జెట్లో రూ.2817 కోట్లు కేటాయించిందన్నారు. భూ అధార్ పేరుతో రైతుల పొలం పాస్బుక్కు, 1బి, అడంగల్, అదార్కార్డు, సెల్ నం. వ్యవసాయ అధికారులకు ఇచ్చి 11 నంబర్లతో కూడి విశిష్ట సంఖ్యను రైతులకు ఇచ్చేందుకు పూనుకుందని దీని ద్వారా రైతులకు తీరని నష్టం జరుగుతుందని తద్వారా కార్పొరేట్ శక్తులకు న్యాయం చేసేందుకు ఈచర్యలు కేంద్ర ప్రభుత ్వం తీసుకుంటుందని దీనిని రద్దుచేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆంధ్రరాష్ట్రంలో అధికశాతం కౌలు రైతులే ఉన్నారని ఈవిధానం ద్వారా కౌలు రైతులకు తీవ్ర నష్టం సంభవించే అవకాశం ఏర్పడుతుందన్నారు. రైతు సంఘాలు, కౌలు రైతుల సంఘాలు వ్యవసాయశాస్త్రవేత్తలు వ్యవసాయ నిపుణులు తదితరులతో విస్తృతమైన చర్యలు జరిపి రైతులను కౌలు రైతులను రక్షించేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వానికి అడుగులకు మడుగులు ఒత్తుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే రైతాంగ ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాజు నాయక్, నాయకులు శంకర్, తెలుగు నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యమిత్ర సమస్యల పరిష్కరించాలి

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః**
ఏపీ వైద్యమిత్ర ఎంప్లాయిస్ యూనియన్ బుధవారం ఎన్టీఆర్ వైద్యసేవలో 17 సంవత ్సరాలు పనిచేస్తున్న వైద్యమిత్ర టీమ్ లీడర్లు,మేనేజర్ ఉదో ్యగ భద్రత



మరియు ఉద్యోగం యొక్క విధి విధానాల కోసం గతంలో సిఈవో పనిచేసిన లక్ష్మీషాకు వినతి పత్రం ఇవ్వగా పరిష్కారం కోసం ఎదురుచుస్తుంటే ట్రాన్స్ఫర్ అయ్యారు. ఆయన ప్లేస్లో మంజుల మేడం రాగ ఈమెను కలిసి పలు సమస్యలు వివరించడం జరిగిందన్నారు. పరిష్కారానికి 15 రోజులు సమయం ఇచ్చి అంతవరకు నిరసనగా నల్లబ్యాడ్జిలతోను ఉద్యోగానికి వెళ్తామని దశలవారిగా అధికారులకు సమస్యలు వివరిస్తామని ఏపీ వైద యమిత్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలిపారు.

## ఫార్మా రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**–ఏడీఏ ఆంజనేయ**

**వెలుగోడు, ఫి బ్రవరి 12, ప్రభాతవార్తః** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చే సబ్సిడీలు అందాలంటే రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలని ఆత్మకూర ఏడీ ఆంజనేయ అన్నారు. బుధవారం మండలంలోని బోయరేవుల గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్య క్రమాన్ని ఆయన పరిశీలించారు. అలాగే మాధవరం గ్రామంలో సాగుచేసిన మినుము పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మేలైన యాజమాన్యం పద్ధతుల ద్వారా నాణ్యమైన పంటలు పండించి పురుగుమందు అవశేషాలు లేని పంటలకు ప్రభుత్వం సో ్ఎక్ సర్టిఫికెట్ పొందాలన్నారు. రైతులందరు సంబంధిత రైతు సేవాకేంద్రాల్లో ఫార్మా రిజిస్ట్రేషన్లు చేయించుకునేలా విఏఏలు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఈయన వెంట మండల వ్యవసాయ అధికారి పవన్కుమార్, వ్యవసాయ విస్తీర్ణ సిబ్బంది సుధారాణి, రామకృష్ణ, నాగలింగం, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు ఆదాయం వచ్చే విధంగా చూడండి

**: డి ఎల్ పి ఓ వీరభద్రప్ప వెల్లడి**

**చిప్పగిరి, ఫిబ్రవరి, 12, ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూరేలా గ్రామాల్లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని డిఎల్పిఓ వీరభద్రప్ప పేర్కొన్నారు. బుధవారం చిప్పగిరి మండలంలోని నేమకల్లు, నగర డోన, చిప్పగిరి, గ్రామాలలో డీఎల్పీఓ పర్యటించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా నెమకల్లు గ్రామంలో బస్టాండులో ఉన్న బంకులను వరుస క్రమంలో ఏర్పాటు చేయించి గ్రామపంచాయతీకి ఆదాయం వచ్చే



విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు. అదేవిధంగా చిప్పగిరి నగర డోన గ్రామాల్లో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను, తనిఖీ చేసి ఈ నెల 15 తారీకున ప్రతి గ్రామంలో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు పండుగ వాతావరణం లాగా ప్రారంభోత్సవం నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవున్నారు. ప్రతి గ్రామంలో విధుల పట్ల నిరంకుశ వైఖరి వదిలి, పంచాయతీకి సంబంధించిన ఆదాయ వనరులను కాపాడుకొని ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లలో చెట్లను నాటి నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి యుఓ పిఆర్డి బాలన్న, కార్యదర్శులు, ప్రమీల, నరసింహ, జయరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ రుణాలను వెంటనే చెల్లించాలి

**: చెల్లించని రైతుల భూములను వేలం వేస్తాం**
**: బెల్దొన సొసైటీ సీఈఓ హరిక్రిష్ణ వెల్లడి**

**చిప్పగిరి, ఫిబ్రవరి, 12, ప్రభాతవార్త :**
బిల్దొన సహకార పరపతి బ్యాంకులో రుణాలు పొందిన రైతులు వెంటనే తిరిగి చెల్లించాలని, బిల్దొన సహకార సొసైటీ బ్యాంకు సీఈవో హరిక్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం సొసైటీ బ్యాంకులో విలేకరుల సమావేశంలో సిఈఓ హరిక్రిష్ణ మాట్లాడుతూ, బ్యాంకులో 28 వేల కోట్ల రుణాలు957 మంది రైతులు రుణాలు పొందినట్లు తెలిపారు. వాటిలో 20 కోట్లు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. 8 కోట్లు రుణాలు మాత్రమే రెగ్యులర్ ఉన్నట్లు పేర్కొన్నారు. 4678 మంది సభ్యు లకు గాను 957 మంది రైతులు రుణాలు పొందారున్నారు.



బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించడం లేదని దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లోన్లు తీసుకున్న రైతులు తొందర్లో వడ్డీ చెల్లించి రుణాలను రెన్యువల్ చేసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఇంతకుముందు మాదిరిగా కాకుండా, ఇప్పుడు మొండిబకాయల రైతుల భూములను వేలం పాట వేయుటకు, ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నట్లు తెలిపారు. కాబట్టి ప్రతి రైతు నిర్లక్ష్య వైఖరి వదిలి బ్యాంకు లోన్లకు సంబంధించి వడ్డీ చెల్లించి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి లోపల రుణాలు చెల్లించని రైతుల పై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ క్లర్క్ ముక్కన పాల్గొన్నారు.

## తేరు బజార్లో పారిశుధ్య పనులు

**: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి**
**: సర్పంచ్ చలవాది రంగమ్మ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్**



**హోళగుంద ఫిబ్రవరి, 12, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలపతి రంగమ్మ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ లో అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని గత వారం నుండి శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం ఉత్సవాలు జరగడంతో స్థానిక తేరు బజారులోని విపరీతంగా చెత్త చెదారం నిండిపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బందితో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు గతంలో లాగా తేరు బజారులో ఎవరు కూడా చెత్తాచెదారం వేరాదని వారు సూచించారు తడి చెత్త పొడి చెత్త కోసం గ్రామంలోని ప్రతి కాలనీలో ఆటో లేక టాక్టర్ వస్తాయని తడి చెత్త పొడి చెత్త వాటిలో వేయాలని వారు తెలిపారు గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు లేకపోతే డెంగ్యూ మలేరియా తదితర విష జ్వరాల నుంచి బాధపడే అవకాశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు గ్రామంలోని విపరీతంగా దోమల బెడత ఎక్కువ ఉందని తదితర కాలనీలలో పంచాయతీ సిబ్బందితో ఫాగింగ్ చేస్తున్నామన్నారు గ్రామంలోని వీధిలైటు డ్రైనేజీ సమస్య పైపులైను లీకేజీలు ఇతర ఏమైనా సమస్యలుంటే తమకు సంప్రదించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**హోళగుంద ఫిబ్రవరి, 12, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని చిన్నాహ్యాట ప్రకాష్ అన్నారు ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ బళ్ళారి ఓపిడి హాస్పిటల్ నందు 3 వ సారి రక్త దానం చేయడం జరిగింది అన్నారు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఎ+ పాజిటివ్ అవసరం ఉన్నందువల్ల వారికి తమకు చరవని ద్వారా తెలపడంతో స్పందించి వెంటనే బళ్లారి కెళ్ళి రక్తదానం చేయడం జరిగింది రక్తదానం చేయడంవల్ల ఎందరో పోయే ప్రాణాలు రక్తదానం చేయడం వల్ల ప్రాణాలు కూడా నిలబట్టే అవకాశాలు ఉన్నాయన్నారు

## కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో అన్నదాన వితరణ

**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**
ఈరోజు శ్రీ కాశి రెడ్డి నయన ఆశ్రమం పంచలింగాల గ్రామం లో పౌర్ణమి రోజు అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది గ్రామప్రజలు అంధారి సహాయం తో మరియు. ఇ రోజు. సుబ్బయ్య గారు అన్న ద దాత పాల్గోనారు కర్నూలు నివాసి చంద్ర కళా మేడం జీ సామాజిక సేవా వ్యక్తి పూజా కార్యక్రమం నిర్వహించారు అన్నదాన వితరణ కార్యక్రమం చేసారు ఈ కార్యక్రమం లో. సపరే



గోవింద్ రాజు కొండారెడ్డి. మోలాలి మహేష్. ప్రతి ఒకరు సహాయం చేసినారు. పూజకార్యక్రమం అనంతరం అన్నప్రసాదం స్వీకరించారు

## వైభవంగా తాతలాలుస్వామి ఉరుసు ఉత్సవాలు

**క్రిష్ణగిరి, పిభ్రవరి12, ప్రభాతవార్త**
మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో వెలిసిన తాతలాలుస్వామి ఉరుసు ఉత్సవాలు బుధవారం రోజు అత్యంత వైభవంగా జరిగాయి.కోరిన కోరికలు తీర్చే దైవంగా గ్రామస్తులు తాతలాలు స్వామిని ఆరాదిస్తారు.వేకువజాముననే స్వామి వారి దర్గాకు విద్యుత్ దీపా ల అలంకరణ, నానా విధ పుష్పాలతో అత్యంత సుందర మనోహరంగా స్వామి దర్గాను అలంకరణ చేశారు.కోరిన కోరికలు



తీరిన భక్తులు వారి శక్తి కొలది కానుకలు సమర్పించారు.సంతా నం కలిగిన దంపతులు పిల్లాడి తూకం చెక్కెరను సమర్పించుకున్నారు.కొంతమంది భక్తు లు వెండి ఉయ్యాలలు సమర్పించారు.స్వామి వారి పల్లకీని గుర్రంపై ఉంచి గ్రామ రహదారుల గుండా ఊరేగింపు నిర్వహించారు.స్వామి వారి గుర్రానికి భక్తులు శక్తి కొలది డబ్బులు సమర్పించారు.ఈ ఉరుసు ఉత్సవాల సందర్భంగా రేలారేలా కార్యక్రమం,మా టి.వీ కళాకారులు సందడి చేశారు.గోపాల్ బృందం చేత మిమిక్రీ కార్యక్ర మం,క్రికెట్ పోటీలు,కబడ్డీ పోటీలు కొనసాగుచున్నాయి.ఈ ఉత్సవాల్లో పాల్గోన్న భక్త బృ ందానికి అన్నప్రాద వితరణ ఏర్పాట్లను దాతల సహాకారంతో ఉత్సవ కమీటీ సభ్యులు చేశారు.

# శ్రీ చౌడేశ్వరీ మాతాకు పట్టు వస్త్రాలను సమర్పించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య



**కోడుమూరు,ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః**
కోడుమూరు పట్టణంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి తిరుణాల సందర్భంగా బుధవారం టీడీపీ జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు,డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ప్రతి ఏటా కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం నుంచి జాతర ఉత్సవాల ప్రారంభంను పురస్కరించుకొని శ్రీ చౌడేశ్వరీ మాతకు పట్టువస్త్రాలను అందించడం అనవాయితీగా వస్తున్న విషయం తెలసిందే. ఆ సాంప్రదాయల ప్రకారంగా కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్నతో పాటు పాలక వర్గం సభ్యులతో అమ్మవారికి చీర సారాను అందించే కార్యక్రమాలకు ఆయా గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలొచ్చారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోట్ల సూర్యహజరయ్యారు. ఆ తరువాత ఇక్కడి నుంచి పట్టణ పురవీధుల గుండా పంచాయతీ పాలక వర్గం సభ్యులు,టీడీపీ శ్రేణులు,కోట్లతో సన్నిహిత సంబందాలు ఉన్న శ్రేయోభిలాషులతో కలిసి అమ్మవారి సన్నిధి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో డప్పువాయిద్యాలతో,మేళతాళాలతో,బణసంచాల సంబరాలతో టీడీపీ శ్రేణులంతా చిందులు వేశారు. ప్రదర్శనలో కోట్ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్దు పెట్టున నినాదాలు చేశారు. అనంతరం అమ్మవారి సన్నిధికి చేరుకున్న కోట్ల సూర్యకు, పంచాయతీ పాలక వర్గం సభ్యలకు ఆలయ ధర్మకర్తలు పూర్ణకంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆ తరువాత అమ్మవారి సన్నిధిలో కోట్ల శ్రీ చౌడేశ్వరీ మాతాకు పట్టువస్త్రాలను సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా కోట్ల ఇక్కడికి వచ్చిన భక్తులతో మాట్లాడారు. పూర్వం నుంచి ఈ ఆలయం దగ్గర జరిగే జాతర ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉందన్నారు. ఇక్కడ జరిగే తిరుణాల ఉత్సవాలను అన్ని వర్గాలంతా కలిసి కట్టుగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాగ్యరత్న,ఎంపీడివో ఎసి రాముడు,పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్,రాష్ట్ర టీడీపీ మహిళా అధికార ప్రతినిధి సి.బి లత,కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ కోట్ల కవితమ్మ,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కె.హేమాద్రిరెడ్డి, కె.మధుసూదన్‌రెడ్డి,ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి,ఎమార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, ఆలయ కమిటి సభ్యులు కావ నాగరాజు,మల్లి,నాగప్ప, టీడీపీ శ్రేణులు లింగం లక్ష్మయ్య, వీరేష్,కోటకొండ ఉస్సేన్,గోరంట్ల తిరుమల నాయుడు,సిరిగిరి మద్ది,ఎం. రమేష్‌బాబు, బి.రాముడు,సాయిరాజేంద్ర,పంచాయతీ సిబ్బంది వెంకటేశ్వర్లు,సురేష్ కుమార్,వాటర్ సిబ్బంది శేఖర్,అంజాద్,క్రిష్ణ,గువ్వల శ్రీను, నాగరాజు,ఎర్రమల్లు,మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

**గ్రామీణ క్రీడలను ప్రారంభించిన కోట్ల :**
పట్టణంలో జాతర సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే గ్రామీణ క్రీడలను డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ క్రీడలల్లో మొదటిగా నిర్వహించిన స్లోసైకిల్ పోటీలకు ఆయా గ్రామాల నుంచి క్రీడాకారులు అధికంగా పాల్గొన్నారు. దాదాపు గంట సేపు జరిగిన ఈ క్రీడా వినోదాన్ని అక్కడికి వచ్చిన జనం ఎంతో ఆసక్తిగా వీక్షింక్షారు. ఈ కార్యక్రమంలో క్రీడా స్టీరింగ్ కమిటి నిర్వాహకులు ఎం.ప్రభాకర్, బలరామ్, దయకార్,నాగేశ్వరరావు,కందనోలు క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో.. ఫుడ్ పాయిజన్..!

**: విద్యార్థుల్లో అస్వస్థతతో హాస్పిటల్లో చేరిక..**
**: అధికారుల నిర్లక్షము, గతములో ఎన్నో సంఘటనలు..**



**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః**
నంద్యాల జిల్లా పరిధిలోని బండి ఆత్మకూరు కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. విద్యాశాఖ అధికారులు తెలిపిన వివరాల మేరకు కేజీబీవీ స్కూల్ నందు ఆహారం తీన్న విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ గా మారడంతో చివర అస్వస్థత కు గురైన సంఘటన చోటుచేసుకుందని తెలిపారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను అధికారులు కోరుతున్నారు. అయితే డాక్టర్లు పరిశీలించిన వారిని ఎలాంటి ప్రాణాపాయం లేదని తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకోవటం జరిగింది. జరిగిన సంఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారి పీ జనార్దన్ రెడ్డి సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ ప్రేమంత కుమార్ లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ముందుగా జీసిడివో కేజీబీవీ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ ను ఆ పాఠశాలలోని సిబ్బందిని ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేయడం జరిగింది. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కేజీబీవీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు ఉడికి,ఉడకని అన్నం పెడుతున్నారన్న ఆరోపణలు వినిపించాయి. ఆ ఉడికి ఉడకని ఆహార పదార్థాలు తినడం కొంత మంది కడుపునొప్పి వాంతులు విరేచనాలు అనారోగ్యంతో గత కొద్ది రోజులుగా విద్యార్థులు బాధపడుతున్నరని ఆరోపించారు. గతములో కూడా ఇలాంటి సంగటనలు జరిగాయి, జీసిడివో కమ్మిసండ్లకు కాకృతి పడిన జిల్లా అధికారులు పట్టించుకోవడము లేదు గత వారమే జిల్లా విద్యాశాఖ అధికారి ఆ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసినప్పటికీ ఇటువంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పూర్తి దర్యాప్తు నివేదికను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అద్యశాఖ అధికారులను ఆదేశించారు.

# కమనీయం శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్సవం



**దేవనకొండ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**
మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్సవం దేవదాయ శాఖ ఈవో వీరయ్య ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య బుధవారం రథోత్సవం కమనీయంగా జరిగింది.ఈ రథోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్,టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి,రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ శాలివాహన రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు వైకంఠం శివప్రసాద్‌లు హాజరై రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.వీరికి తొలుత దేవదాయ శాఖ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతూ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక సీఐ వంశీనాథ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.రథోత్సవం కార్యక్రమాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ముడుపులు చెల్లించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్,టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చిరప్ప ,రామరావు నాయుడు,మల్లేపల్లి రంగడు,రాజశేఖర్‌గౌడ్,శాంతి కుమార్,రాజగోపాల్ గౌడ్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల సబ్ డివిజన్ కు సంబందించి నేర సమీక్షా సమావేశం నిర్వహణ..

**: జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః**
నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో నంద్యాల సబ్ డివిజన్ కు సంబందించి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ కొరకు తీసుకోవలసిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించడం జరిగింది. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు మరియు పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రేవ్ కేసులు వీగిపోకుండా ముద్దాయిలకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. బాధితులకు న్యాయం జరగాలంటే, నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన బాలురు/బాలికలు యొక్క విషయాలలో త్వరితగతిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి యొక్క ఆచూకీ తెలుసుకొని వారి యొక్క తల్లిదండ్రులకు అప్పగించాలి. స్కూల్ ,కళాశాలలు, హాస్టల్ లలో విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కల్పించాలి. రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలు అనగా హెచ్చరిక బోర్డులు,క్యాట్ ఐస్,రోడ్డు బోర్డర్ లైన్స మొదలగు వాటిని ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు ఆదిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి. విజిబుల్ పోలీసింగ్ పెంచాలి. బీట్స్ రీ ఆర్గనైజ్ చేసి పట్టణ మారుమూల ప్రాంతాలకు బీట్స్ తిరిగేలా చర్యలు తీసుకోవాలి. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా పెంచండి. రౌడీ షీటర్ లు సత్ప్రవర్తనతో మెలగాలని అవగహన కార్యక్రమము నిర్వహించాలి. ఎన్ఫోర్స్‌మెంట్ పై ప్రత్యక దృష్టి ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి,మద్యం శిదీళీ రైస్ అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, నాటు సారాయిని పూర్తిగా నివారించాలలి మరియు భాహిరంగ మద్యపానం,డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోవాలి. ఈ కార్యాక్రమం నందు జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల ఎస్ డి పి ఓ. మంద.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు గారు పాల్గొన్నారు.

# డిప్యూటీ డి.ఇ.ఓ గా నియమితులైన శంకర్ ప్రసాద్

**: అభినందించిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్లు..**



**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః**
నూతనంగా నియమించబడిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శంకర్ ప్రసాద్ ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ లందరూ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా శంకర్ ప్రసాద్ నియామకంపై కరస్పాండెంట్లు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో ప్రవేట్ పాఠశాలకు అండగా ఉంటూ ప్రవేట్ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాయలసీమ రీజియన్ అధ్యక్షులు దండే దస్తగిరి కోరారు. మృదుస్వభావి, మంచి వ్యక్తి, సహాయం చేసే గుణం ఉన్న వ్యక్తిని డిప్యూటీ డీఈవో గా నియమించడం అభినందనీయమని పొలిటికల్ సలహాదారుడు పడకండ్ల సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సమత విద్యానికేతన్ కరస్పాండెంట్ బాలచంద్రుడు, కానల నారాయణ స్కూల్ కరస్పాండెంట్ పాండే, సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బత్తిన వెంకటేశ్వర్లు, కానాల స్లేట్ స్కూలు న్యామతుల్లా తదితర కరస్పాండెంట్లు పాల్గొని శంకర్ ప్రసాద్ ని అభినందించడం జరిగింది.

# మంత్రి బీసీని మర్యాదపూర్వకంగా కలిసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి



**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః**
వెలగపూడి సచివాలయంలో ఆర్ బీ శాఖ మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు తదితరులు..

# మంత్రి బీసీ మర్యాదపూర్వకంగా కలిసిన సూళ్లూరుపేట టీడీపీ నాయకులు..



**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః**
వెలగపూడి సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపా యాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు..

# సైరిక్స్ సిబ్బందితో అవేర్నెస్ ప్రోగ్రామ్



**కరూ ్నలు హాస్పిటల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః**
ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరీ హాల్‌లో సైరిక్స్ హెల్త్‌కేర్ బయో మెడికల్ వైద్యపరికరాలపై క్రిటికల్ కేర్ ఎక్విప్‌మెంట్స్ పై, యూజర్ ట్రైనింగ్ శిక్షణలో భాగంగా ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బందికి సైరిక్స్ సిబ్బందితో అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందని ఆసుపత్రి సూరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని పలు ఎమర్జెన్సీ విభాగాల్లో ఉండే బయోమెడికల్ ఎక్విప్మెంట్ ప్రతిరోజు శుభ్రంగా ఉండేటట్టు చూసుకోవలని నర్సింగ్ సిబ్బందికి అదేశించారు. ఆసుపత్రిలో ఉండే బయోమెడికల్ పరికరాల యొక్క రికార్డ్స్‌ను ప్రాపర్‌గా మెయింటెన్ చేయాలని నర్సింగ్ సిబ్బందికి అదేశించారు. కార్యక్రమానికి సిఎస్ఆర్ఎంఒ డా.వెంకటేశ్వర్‌రావు, అడ్మిని స్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, అసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ శివబాల నగాంజన్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, బయోమెడికల్ ఇంజనీర్ ఉమేష్, సైరిక్స్ సిబ్బంది విజయ్‌కుమార్ తదితరులు పాల్గొనా న్నరు.

# జేఈఈ మెయిన్స్(ఫేస్-I)లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం



**కర్నూలు విద్య, ఫి బ్రవరి 12, ప్రభాతవార్తః**
ఎన్‌టిఏ వారు విడుదల చేసిన జేఈఈ మెయిన్స్‌లో (ఫేస్-1) పరీక్ష ఫలితాల్లో మారోసారి కర్నూలు నారాయణ విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ప్రశంసించింది.కరూ ్నలు నారాయణ కళాశాల నుండి టి మిథున్‌సాయికుమార్ 99.91 శాతం, కె జీవన్ కుమార్ 99.85 శాతం, కె చరణ్‌కుమార్ 99.84 శాతం, ఎన్ శివ ధనుష్ 99.48 శాతం, కే సాయి శృతి 99.43 శాతం, ఎంబి ఖాజా ఫయోజన్ అహమ్మద్ 99.43 శాతం, కె సాయి భాస్కర్ 99.21 శాతం, డి ధరణి 99.9 శాతం, ఎన్ హర్షిత 98.87 శాతం, ఏ ఫణిశ్రీ సౌంగంధ్ 98.81 శాతం, కె తన్మాయిరెడ్డి 98.49 శాతం, జే ప్రణీత్‌కుమార్ 98.38 శాతం, టి రాహుల్ అరురూప్ 98.38 శాతం, పి దేవిశ్రీ చరణ్ 98.24 శాతం, ఆర్ యోగేష్ కుమార్ 98.1 శాతం, షేక్ మహమ్మద్ జైద్ అహ్మద్ 97.76 శాతం, ఎస్ సాయి మానస్ గౌడ్ 97.69 శాతం. ఎస్ కారాన్స్ 97.54 శాతం, డి మధు చైతన్యరెడ్డి 97.53 శాతం సాధించారు. అలాగే 99 శాతంపైనా 8 మంది, 98 శాతంపై 15 మంది, 97 శాతంపైనా 19 మంది, 96 శాతంపై 25 మంది, 95 శాతంపైన 28 మంది,90 శాతంపైన 47 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం జరిగిందన్నారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల డిజీఎం టి గోవర్ధన్‌రెడ్డి, ఢీన్ ఆంజనేయరెడ్డి, విశ్వనాధ్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్ సారిక, విజయమోహన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్‌ఫ్లూ అలర్ట్

- బర్డ్‌ఫ్లూ పై మండలంలో ఆందోళన
- పౌల్ట్రీ ఫారాల్లో అధికారుల తనిఖీలు
- కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో కర్ణాటక చెక్‌పోస్టు వద్ద అప్రమత్తం
- కర్ణాటక నుంచి ఆంధ్రలోకి కోళ్ల సరఫరా పై నిషేధం
- ఉడికి ఉడకని చికెన్ తింటే ప్రమాదమే
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు





**ఆలూరు రూరల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** బర్డ్‌ఫ్లూ ఈ పదం వింటనే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అయితే ఇటీవలే తెలంగాణలో మహారాష్ట్ర నుంచి వచ్చిన ఒక వ్యక్తికి బర్డ్‌ఫ్లూ కేసు నిర్ధారణ కావడంతో ఆందోళన కలిగిస్తుంది. కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయి వెంటనే కర్ణాటక నుండి మరియు ఇతర రాష్ట్రాల నుండి ఆంధ్రాలోని ఆలూరు ప్రాంతాలకు కోళ్ల సరఫరాను అడ్డుకోవాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. బార్డర్ చెక్‌పోస్టుల వద్ద అధికారులను అప్రమత్తం చేశారు. కోళ్ల సరఫరాను చేయకుండా సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలంటూ జిల్లా అధికారులు కూడా మండలస్థాయి అధికారులను అలర్ట్ చేసినట్లు సమాచారం. అయితే ఉడికి ఉడకని చికెన్ ద్వారా బర్డ్‌ఫ్లూ వస్తుందని, బర్డ్‌ఫ్లూ వస్తే మోషన్, వాంతులు, విరేచనాలతోపాటు కాళ్లు, చేతులు చచ్చుబడి మంచానికే పరిమితమవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. (హెచ్‌పీఏఐ) వ్యాపించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రభుత్వం హెచ్చరించింది. దీంతో చికెన్ ధరలు ఒక్కసారిగా పడిపోయి కిలో రూ.220ల నుండి రూ.170లకు దిగివచ్చింది. మరికొన్ని రోజుల్లో ధర ఇంకా పడిపోయే అవకాశాలు కనపడుతున్నాయి. గతంలో కోళ్లకు వచ్చిన బర్డ్‌ఫ్లూ వల్ల రాష్ట్రంలో అనేక మంది పౌల్ట్రీ రంగ యజమానులు ఈ రంగం పై ఆధారపడి ఉన్న చికెన్ సెంటర్ వ్యాపారులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. దీంతో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు మంత్రులు కూడా స్వయగా చికెన్ తిని ఎలాంటి రోగాలు రావాని నమ్మించడానికి రంగంలోకి దిగడంతో సద్దుమణిగింది. ఇప్పుడు మరొకసారి బర్డ్‌ఫ్లూ పక్క రాష్ట్రం తెలంగాణ వ్యాపించడంతో ఇటు చికెన్ ప్రియులతోపాటు వ్యాపారస్తుల్లో ఆందోళన మొదలైందని చెప్పక తప్పదు. అయితే ఆకుకూరలను గోరువెచ్చని నీటితో కడిగి వాటితో కూరాలు చేసుకోవాలని అదే విధంగా చికెన్, కోడిగుడ్ల విషయంలో వాటిని పూర్తిస్థాయిలో ఉడికించిన తరువాతనే కూరాలుగా తయారు చేసుకోవడం మంచిదని ఆలూరు ప్రభుత్వ వైద్యశాల జనరల్ సర్జన్ డాక్టర్ షేక్ వహీద్ సూచిస్తున్నారు. పిల్లలు, పెద్దలు మలవిసర్జనకు వెళ్లిన తరువాత చేతులును శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పిల్లలకు వడ్డించే సమయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# భక్తి శ్రద్దలతో సిద్ధారుడా స్వామి పల్లకోత్సవం..

**- ఆద్యాత్మికం సిద్ధారుడా స్వామి మఠం..**



**కోసిగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**
కోసిగిలోని ఉరుకుంద రోడ్డు నందు నిర్మించిన శ్రీ సిద్దారుఢా స్వామి దేవాలయంలో స్వామి వారి పల్లకోత్సవం భక్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన జరిగి ఎనిమిది సంవత్సరాలు అయిన సందర్బంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో ఈ కార్య క్రమం నిర్వహించారు. ముందుగా మాఘ పౌర్ణమి శుభ సందర్భంగా ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, మంగళ హారతి జరిగింది.. అలాగే దేవాలయంలో సిద్దారుఢా స్వామి, నంది, పార్వతీ పరమేశ్వరుడు, సీతారామలక్ష్మన్న, అంజినేయ స్వామి విగ్రహాలతో పాటు, నవ గ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా గ్రామంలో మహాస్వాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.. అంతేకాక 5 అడుగుల ఎత్తున ఉన్న రథంలో ఉత్సవాన్ని నిర్వహించి. అంతకు ముందుగా స్వామి వారిని పుర వీదుల గుండా పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అరుడాజ్యోతి నిజానంద స్వాములు, ఉరవకొండ శ్రీ గవిమఠం సంస్థాన పీఠాధిపతి కరిబసవరాజేంద్ర మహా స్వాములు, హాల్వీ సంస్థాధిపీఠాధిపతి శ్రీ అభినవ మహంతేశ్వర స్వామి, కొక్కరచేడు శంకరానంద ఆశ్రమం మాతృశ్రీ గురుచరణానందగిరి మాతాజి, మాతృశ్రీ అనంతాగిరిలు, కోసిగి భక్త జనులు తదితరులు పాల్గొన్నారు.

# దొర్నిపాడు ఎస్ఐగా హనుమంతరెడ్డి



**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః**
దొర్నిపాడు మండల పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా హనుమంతరెడ్డి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర ్భంగా స్టేషన్‌సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఐ హనుమంతరెడ్డి మాట్లాడుతూ మండలంలో అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. మట్కా, జూదం, నాటుసారా, బెల్టుషాపులు తదితర కార్యకలాపాలు కొనసాగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హనుమంతరెడ్డి హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజలు ఏదైనా సమాచారం ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# బనగానపల్లె పట్టణ ప్రజల ఆరోగ్యం కోసమే ప్లాస్టిక్ నిషేధం

**- ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో అంతం చేయడానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు**



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణ ప్రజల ఆర్యోగాన్ని పరిరక్షించడానికే ప్లాస్టిక్‌ను నిషేధించినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. అలాగే బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో అంతమొందించడానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించడం హర్షించదగ్గ విషయమన్నారు. పర్యావరణానికి పెను ముప్పుగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించడమే తమ లక్ష్యంగా పనిచేయడం జరిగిందని, బనగానపల్లె పట్టణ ప్రజలు తమ కుటుంబ సభ్యులుగా భావించి నా బనగానపల్లె నా ఆరోగ్యం అనే బృత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అదే విధంగా హిందువుల ఆరాధ్యదైవమైన గోమాతను రక్షించాలని, వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వాటి సంరక్షణార్థం పశుగ్రాసాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి బనగానపల్లె పట్టణంలో పర్యటించారు. అలాగే మురుగు కాలువల్లో కూడా ప్లాస్టిక్ పేరుకుపోయి నిల్వ ఉన్నా వ్యర్థాలను ఎలాగైనా అరికట్టాలని బీసీ ఇందిరారెడ్డి ఆలోచనలను అమలు చేశారు. ఇందులో భాగంగా బనగానపల్లె పట్టణంలోని స్థానిక తేదేపా కారా ్యలయం నందు బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బనగానపల్లె పట్టణ ప్రజలు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ టీడీపీకి ఇచ్చి తమను గెలిపించడం జరిగిందని ప్రజలకు ఏమేర రుణం తీర్చుకోవాలన్నా ఆలోచనతోనే తాను ప్లాస్టిక్ నిర్మూలన చేపట్టాలని ఆలోచించి దానిని రా ష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి తెలియజేశారు. ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యంగా గత జనవరి 15వ తేది నుండి బనగానపల్లె పట్టణంలో పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిర్మూలన చేపట్టడం జరిగిందని మరికొన్ని చోట్ల అక్కడక్కడ ప్లాస్టిక్ వాడడం జరుగుతుందని వాటిని కూడా పూర్తిగా నిర్మూలించాలన్న సంకల్పంతో బీసీ ఇందిరారెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రావణ్, సంఘం హైదర్, సంజీవరెడ్డి, బొంతల ఫణీంద్ర, వెంకటసుబ్బయ్య, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో వ్యక్తి మృతదేహం లభ్యం



**బనగానపల్లె, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్ఐ దుగ్గిరెడ్డి తెలిపారు. ఎస్ఐ దుగ్గిరెడ్డి తెలిపిన వివరాల మేరకు పట్టణ శివార్లలో గల కోవెలకుంట్ల రోడ్డులో ఎస్సార్బీసీ సబ్ కెనాల్‌లో ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్తానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకోని పరిశీలించామన్నారు. మృతుడి వివరాలు లభ్యంకాలేదన్నారు. మృతుడి ఆనవాళ్లను బట్టి ఆ వ్యక్తి ముస్లిం అయి ఉండవచ్చని అనుమానం కలుగుతుందన్నారు. కావునా ఆ వ్యక్తిని గుర్తించినట్లయితే అర్బన్ సీఐ 9121101124, ఎస్ఐ 9121101042 సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనుమానస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.